News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :247 | ఖమ్మం | మంగళవారం, అక్టోబర్ 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- "గృహలక్ష్మి ఇంటింటి సర్వేకి అధికార పార్టీ సైన్యమే రాబోతుందా.?"
- "గత ప్రభుత్వం చేసిన తప్పే ప్రస్తుత ప్రభుత్వం చేయనుందా.?"
- "అసలు గృహలక్ష్మి పథకానికి అర్హత ఏమిటి.?"
- "అసలు ఎస్సీ - ఎస్టీ కి గృహలక్ష్మి రిజర్వేషన్లు ఉన్నాయా.?"
- "కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ లెంటల్ ఇంటి బిల్లులు కూడా అందుకొని వారి పరిస్థితి ఏంటి.?"
- "గృహలక్ష్మి పథకం పేరుతో పలు రకాల మండల పార్టీ నాయకులు పన్నుతున్న పద్మవ్యూహం ఏంటి.?"



# నిరుపేదలకు 'గృహలక్ష్మి'



## అధికార పార్టీ నీడలో ఉన్న వాళ్లకే నా"
# నిలువు నీడ.? లేక.!

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్" తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం పై ఇప్పటికే పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, అసలు గృహలక్ష్మి పథకానికి అర్హత ఏమిటి.? పార్టీ జెండా మోయడమే మా ఎజెండాగా అనుకున్న వారికి మాత్రమే" గృహలక్ష్మి అదృష్టం వరిస్తుంది అని పలు పార్టీలు వెల్లడి చేస్తున్న విమర్శలు ఎంతవరకు నిజాలు.? ఒకవేళ అదే జరిగితే గిరిజన సంఘాల పరిస్థితి ఏంటి.? గత ప్రభుత్వ పాలనలో జరిగినటువంటి తప్పిదాలను వెతికి కెసిఆర్ రెండు పడకల ఇళ్లపై పలు రకాల ఆరోపణల జల్లు కురిపించినటువంటి, ప్రస్తుత అధికార పార్టీ, గృహలక్ష్మి ఇళ్లపై ఎలాంటి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.. అప్పటి కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇంటి పథకానికి అర్హులైన వారు అసలు ఎంతవరకు ఇందిరమ్మ ఇళ్లపై పూర్తి స్థాయిలో లబ్ధి పొందారు.. ఇందిరమ్మ ఇంటి బిల్లులను పూర్తిస్థాయిలో అందుకొని బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి స్పష్టత కల్పించనుంది, అసలు నూతనంగా ఏర్పడినటువంటి రేషన్ కార్డులకు గృహలక్ష్మి పథకం వరించనుందా...గత ప్రభుత్వం ఏర్పరచినటువంటి పలు రకాల పథకాల పేర్లతో మండల నాయకులు జోబులు నింపుకున్న విషయం గూర్చి. పాత్రికేయులు పలుమార్లు కథనాలు రాయగా, ముట్టి ముట్టనట్టు అంటి అంటనట్టు ఇచ్చి ఇవ్వనట్టు బాధితులకు మండల నాయకులు తీసుకున్న సొమ్ములు తిరిగిచ్చారన్న విషయం జగమెరిగిన సత్యమే" మరి ఇప్పుడు గృహలక్ష్మి పథకం పేరుతో మరల పైసా వసూల్ చేయనున్నారా...? అనే విషయం మాత్రం మండలాల్లో చేర్చనఅంశంగా మారింది.. అసలే ఇచ్చిన 6 గ్యారంటీల విషయంలో సతమతం అవుతున్న ప్రస్తుత పార్టీ గత పాలకులు చేసినటువంటి తప్పిదాలను మరల కొనసాగిస్తే మాత్రం కచ్చితంగా "కథ కంచికి" "పార్టీ ఇంటికి చేరాల్సిందే" అన్నట్టుగా ప్రజా ఊహగానాలు...




## మానుకోట మున్సిపాలిటీలో
# మాయజాలం..?


- LPC లేకుండ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉద్యోగం
- అటెండర్ ఉద్యోగి జవాను గా, పారిశుధ్య కార్మికులు అట్టెండర్ గా
- మున్సిపాలిటీ డ్రైవర్ ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం
- 30 వేళా రూపాయలు వసూలు చేసిన షనిటరి ఇన్స్పెక్టర్ ఎవరు?
- మున్సిపాలిటీ కమీషనర్ కు ఫిర్యాదు చేస్తే ఉల్టా కేసు వేస్తామంటూ బెదిరింపులు?
- కార్మికులు హాజరు కాకుండానే మష్టర్లో హాజరు జీతంలో వాటా ఎంత?
- జీతాలు పెరిగితే ఒక్కో కార్మికుడు వెయ్యి చెల్లించాల్సిందే

మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ లో రోజు రోజుకు పెరుగుతున్న అవినీతి అదేమని అడిగితే ఉల్టా కేసు లు పెడతామని బెదిరిస్తున్నారంటూ భాదితులు వాపోతున్నరు. ఓ పక్క ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మరోపక్క వచ్చే జీతాలతో వాటాలు ఇవ్వాలంటూ ఇన్స్పాక్టర్ లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, చాలి చాలని జీతాలతో ఇటు జీవనం గడపలేక ఉద్యోగం వదులుకోలేక సతమతమవుతున్నరు.

వివరాలు 2లో..

## మున్సిపాలిటీ డ్రైవర్ ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం


ఓ కార్మికుడి వద్దనుండి చెత్తబండి డ్రైవర్ పోస్ట్ ఇప్పిస్తానంటూ 30 వేల రూపాయలు వసూలు చేసిన శానిటరీ ఇన్స్పెక్టర్, ఆ కార్మికుడికి ఉద్యగం ఇవ్వక, డబ్బులు ఇవ్వక కమిషనర్ కు ఫిర్యాదు చేస్తే ఎంక్వేరి చేస్తానని చెప్పి కాలయాపన చేసారని, ఎన్ని రోజులు అయిన న్యాయం జరగకపోడం తో మరో సారి కమిషనర్ ను బాధితుడు కలిస్తే నన్ను అడిగి ఇచ్చినవా?ఇంకోసారి నాదెగ్గరకు వస్తే ని మీదే ఉల్టా కేసు పెడతానని బెదిరించడాని బాధితుడు బోరుమంటున్నారు.



## ఈ నెల 24న ఏపీ, తెలంగాణ అపరిష్కృత అంశాలపై కేంద్ర హెూంశాఖ కీలక సమావేశం

- రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు
- ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్న పలు అంశాలు
- తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్న కేంద్ర హెూంశాఖ

వివరాలు 2లో..



ఏపీ, తెలంగాణ మధ్య విభజన సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లయినప్పటికీ, ఇంకా అనేక అంశాలు ఓ కొలిక్కి రావాల్సి ఉంది. ఈ అపరిష్కృత అంశాలపై కేంద్ర హెూంశాఖ చొరవ తీసుకుని సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. తాజాగా, ఈ నెల 24న కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భేటీలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనే

- హైదరాబాద్ శాంతి భద్రతల విఘాతానికి కుట్ర.. రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నం : సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్ల పరిహారం
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు
- ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామన్న సీఎం




వివరాలు 2లో..

# మతోన్మాదంపై ఉక్కుపాదం

## చేనేతల సంక్షేమానికి కృషి చేస్తాం
### సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, అక్టోబర్ 21,:రాష్ట్రంలో చేనేతల సంక్షేమానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తోపాటు ఆశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకు రావడానికి అన్నివిధాలా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా నేతన్నలు తయారు చేసిన పలు వస్త్రాలను ఆయన పరిశీలించారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై
# జోక్యం చేసుకోలేం

- తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు త్రిసభ్య ధర్మాసనం నిరాకరణ
- నిన్న నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు



వివరాలు 2లో..

## ఇతర రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ!



- ఢిల్లీలో ఐసీఈఏ సమావేశం
- హాజరైన ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్
- ఏపీని ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చే చర్యలపై వివరణ

ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కేవలం ఇతర రాష్ట్రాలతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా తాము పోటీపడుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇండియన్ సెల్యులర్ అండ్

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూలుస్తారని బండి సంజయ్ బాధపడుతున్నారు

- రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రహస్య స్నేహితుడని విమర్శ
- విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశముందన్న కేటీఆర్
- గ్రూప్ 1 విద్యార్థులు కోరితే తాము కోర్టులో కేసు వేశామన్న కేటీఆర్
- జర్నలిస్టులను తాను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన

వివరాలు 2లో..




## అందుబాటులోకి ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్
### ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి



గ్రేటర్ హైదరాబాద్ లో విద్యుత్ నిలిచిపోతే ఎమర్జెన్సీ సర్వీసుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ దగ్గర డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ జెండా ఊపి డిప్యూటీ సీఎం భట్టి

వివరాలు 2లో..

# మతోన్మాదంపై ఉక్కుపాదం

తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద శక్తులపై ఉక్కు పాదం మోపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కొంతమంది కావాలనే హైదరాబాద్ లో శాంతి భద్రతలు విఘాతం కలిగించి.. అలజడి సృష్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గోషామహల్ స్టేడియంలో అక్టోబర్ 21న నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ ప్రోగ్రామ్ లో డీజీపీ జితేందర్, హోం శాఖ ఉన్నత అధికారులు, పోలీసు డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన సంఘటనలో నేరగాలను కఠినంగా శిక్షిస్తామని ఆయన చెప్పారు. ప్రజలు సంయమనం పాటించాలని ముఖ్యమంత్రి కోరారు. ఎంతో భావాద్వేగంతో పోలీసులు పని చేస్తున్నారని వారి విధులకు ఆటంకాలు కలిగించకూడదని ఆయన హెచ్చరించారు. పోలీసుల సేవలు గుర్తించాలని రేవంత్ రెడ్డి ప్రజలకు కోరారు. వివిధ మతాల పండుగలకు పోలీసులు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘించే వారిని చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త, కొత్త తరహాలో రోజురోజుకు సైబర్ క్రైమ్ లు పెరిగిపోతున్నాయని.. చదువుకున్న వారే సైబర్ నేరగాళ్ల వలలో పడటం బాధకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఏఐ టెక్నాలజీతో ట్రాఫిక్ సమస్యకి చెక్ పెట్టాడానికి ట్రై చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అరికట్టేందుకు టీజీ న్యాభ్ ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి.. డీజీ స్థాయి అధికారిని నియమించామన్నారు. శాంతి భద్రతలను ఎవ్వరూ చేతిల్లోకి తీసుకోవద్దని ఆయన హెచ్చరించారు.

**పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్**

హైదరాబాద్: మందిరాలు, మసీదుల వద్ద కొందరు మతవైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల ఫ్లాగ్ డేలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల ముత్యాలమ్మ గుడి వద్ద చోటు చేసుకున్న ఘటన ఆందోళన కలిగిస్తోందని అన్నారు. పోలీసులు నిందితులను వెంటనే పట్టుకొన్నారు. వారి మానసిక స్థితిని కూడా పరిశీలించారని అన్నారు. పోలీసు వ్యవస్థ సక్రమంగా పనిచేస్తేనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, అలాగైతేనే ఇతర దేశాల వారు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని అన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకూ పరిష్కారం లభిస్తుందని చెప్పారు. పోలీసు ఉద్యోగం అనేది భావోద్వేగంతో కూడిన బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కృత్రిమ మేధ(ఏఐ)ని వినియోగించుకోవాలని చెప్పారు. ఇటీవల 13వేల మందికి కానిస్టేబుల్, 500 మందికి పైగా ఎస్సైలుగా పోస్టింగ్స్ ఇచ్చామని, అందులో చాలా మంది ఐఐటీలో చదువుకున్న వారున్నారని, ఎంటెక్ చేసిన వారున్నారని అన్నారు. ఉన్నత చదువులు చదివిన వారు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కఠినమైన పోలీసు శాఖను ఎంపిక చేసుకోవడం గొప్ప విషయమని కొనియాడారు.

**అమరులైన పోలీసు కుటుంబాలకు పరిహారం పెంపు**

విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసు కుటుంబాలకు పరిహారం పెంచుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విధి నిర్వహణలో చనిపోయిన ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని వివరించారు. అదే విధంగా శాశ్వత అంగవైకల్యం పొందితే రూ. 50 లక్షలు, తీవ్రంగా గాయపడితే రూ. 10 లక్షలు అందిస్తామని తెలిపారు. విధుల్లో వేరే ప్రాంతాలకు వెళ్లే పోలీసులకు సంబంధించిన అన్ని ఖర్చులనూ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని, పోలీసులు ఆత్మాభిమానంతో పనిచేయాలని కోరారు. తెలంగాణ పోలీసులు రోల్ మోడల్ గా నిలిచారని, ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారని వివరించారు. సేవలను మరింత విస్తృతం చేసి ప్రజల ధన,మాన, ప్రాణాలను కాపాడటంలో ముందుండాలని సీఎం ఆకాంక్షించారు.

# మానుకోట మున్సిపాలిటీ లో మాయాజాలం?

**కార్మికులు హాజరు కాకుండానే మస్టర్లో హాజరు జీతంలో వాటా ఎంత?**

ప్రతి రోజు ఉదయాన్నే విధులకు హాజరు అయ్యే మున్సిపాలిటీ కార్మికులతో బేరసారాలు ఆడి విధులకు రాని కార్మికుల హాజరు వేసి జీతం లో సగం ఇవ్వాలని ఒప్పందాలు కుదుర్చుకుం టున్నార ని దానివల్ల మిగతా కార్మికుల పై పని భారం పడుతుందన్నారు

**జీతాలు పెరిగితే ఒక్కో కార్మికుడు వెయ్యి చెల్లించాల్సిందే**

ఎంతో కష్టపడి రేయింబవళ్లు,ఎండ వాన చూడకుండా కష్టపడుతున్న కార్మికుల జీతాలు పెరిగితే పెరిగిన జీతాల బిల్లు పై సంతకాలు పెట్టడంకోసం ఒక్కో కార్మికుడు వెయ్యి రూపాయలు చెల్లిస్తేనే సంతకాలు చేసి బిల్ విడుదల చేశారని ఇలా కార్మికుల కష్టాన్ని డబ్బులను దోచుకుంటున్నారని వారి ఆవేదనను వెల్లడించారు.అటెండర్ ఉద్యోగి జవాను గా, పారిశుధ్య కార్మికులు ఆఫీసు లో అట్టెండర్ గా, వివిధ విభాగాలలో ఆఫీసు లో ఎవరి స్వలాభం కోసమో అధికారులూ తేల్చాల్సి ఉంది. LPC లేకుండ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉద్యోగం చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, శానిటరీ అసిస్టెంట్స్ ఉన్నా సరే, జూనియర్ అసిస్టెంట్ తో శానిటరీ ఉద్యోగం చేపిస్తుంది ఎవరి స్వలాభం కోసమో.జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపిస్తే ఇంకా ఎన్నో అవినీతి బాగోతాలు బయటకు వస్తాయని కార్మికులు వాపోతున్నారు. మరికొన్ని అవినీతి బాగోతాలు మరో సంచికలో

# రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూలుస్తారని బండి సంజయ్ బాధపడుతున్నారు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడిపోతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడటం లేదన్నారు. కర్ణాటకలో తమ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తోందని అక్కడి
సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారని, ఇక్కడ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ రహస్య స్నేహాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కర్ణాటకలో అంతపెద్ద వాల్మీకి స్కాం జరిగి... అందులో తెలంగాణ కాంగ్రెస్ నేతల హస్తం ఉంటే ఇప్పటి వరకు ఒక్క అరెస్ట్ ఎందుకు జరగలేదో చెప్పాలన్నారు. అమృత్ స్కాంలో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా ఇప్పటికీ స్పందించలేదన్నారు. ఎవరికి ఎవరు దోస్తులో ప్రజలకు అ న్నీ తెలుసని వ్యాఖ్యానించారు. అవసరమైనప్పుడు అన్ని బయటపడతాయన్నారు.

**విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశం**

ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ.300 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ ఛార్జీలు రూ.10 నుంచి ఏకంగా రూ.50 పెంచాలని ప్రతిపాదన చేశారని మండిపడ్డారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అన్నారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సామాన్యుల గృహాలకు సంబంధించి భారీగా విద్యుత్ బిల్లుల భారం పడనుందన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన అన్నారు. ఇది పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయటమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని హెచ్చరించారు.ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని, ఫాక్స్‌కాన్ సంస్థ కూడా కంపెనీ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారని... కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టాలన్న అంశానికి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఏమీ చెప్పటం లేదన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కంలు ఛార్జీలు పెంచాలని ప్రతిపాదన చేశాయని గుర్తు చేశారు. ట్రూ అప్ ఛార్జీలు రూ.12 వందల కోట్లు కావాలంటే తామే భరిస్తామని అప్పుడు కేసీఆర్ చెప్పి... ప్రజల మీద భారం పడకుండా చేశారన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని, అది సామాన్యుడి జీవితంలో దైనందిన అవసరంగా భావించినట్లు చెప్పారు. అందుకే తాము రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించామని, 24 గంటల కరెంట్ ఇచ్చామన్నారు.నాయి బ్రహ్మణులు, రజకులకు ఉచిత కరెంట్ ఇచ్చామని, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దానిని 24 వేల మెగావాట్లకు తీసుకువెళ్లామన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉందన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామన్నారు. తాజా ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని వాపోయారు.అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్‌ను కోరినట్లు చెప్పారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్‌లో తమ వాదనలు వినిపిస్తామన్నారు. అశోక్ నగర్ వెళ్లకుండా తనను అడ్డుకుంటే.. పిల్లలే తెలంగాణ భవన్‌కు వచ్చి తనను కలిశారని వెల్లడించారు.

**వారు కోరితేనే కేసు వేశాం**

విద్యార్థులు కోరడంతోనే తామే కపిల్ సిబాల్ లాంటి లాయర్‌ను పెట్టి సుప్రీంకోర్టులో కేసు వేశామన్నారు. శుక్రవారమే విచారణ జరుగుతుందని భావించామని, కానీ సోమవారం విచారణకు తీసుకున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తాము లేవనెత్తిన ఏ అంశాన్ని వ్యతిరేకించలేదన్నారు. జీవో 29పై తీర్పు వచ్చే వరకు ఫలితాలు ఇవ్వవద్దని తెలిపిందని, విచారణ కూడా వేగంగా జరపాలని కోరిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లకు అనుగుణంగా తాము జీవో నంబర్ 552ను తీసుకువచ్చామన్నారు. ఓపెన్ కోటాలో కూడా మెరిట్ ప్రకారం అందరికీ అవకాశం కల్పించామన్నారు.

**జీవో 29 ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉంది**

జీవో 29 అనేది ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉందన్నారు. ఫిబ్రవరి నుంచే తాము ఇది అన్యాయమైన జీవో అని చెబుతూ వస్తున్నామన్నారు. గ్రూప్-1కు మెయిన్స్ పరీక్ష రాసే పిల్లలకు ప్రశాంతమైన వాతావారణం లేకుండా చేశారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వాళ్లను బతకనివ్వకుండా ఎగ్జామ్‌కు వారం రోజుల ముందు ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. కోర్టు కేసు తేలేదాక తాము విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పటం తప్పా? అని నిలదీశారు. స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లను కేసీఆర్ తెచ్చారని, కానీ దాంట్లో నాన్ లోకల్స్ వచ్చేలా కుట్రలు చేస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారన్నారు. నాడు రాహుల్ గాంధీ అశోక్ నగర్ వస్తే సెక్యూరిటీ కల్పించామని, కానీ ఇప్పుడు మాత్రం తమను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

తెలుగు అకాడమీ ప్రామాణికం కాదని చెబితే ఎలా అని నిలదీశారు. ఈ అన్ని అంశాలు తేలే వరకు ఎగ్జామ్స్ రీ-షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తన చర్య ద్వారా బలహీన వర్గాలపై ఉన్న వ్యతిరేకతను చాటుకున్నారన్నారు. జీవో 29 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణేతరులకు కూడా ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయోజనాలు కల్పించే కుట్ర చేస్తోందన్నారు. పరీక్షల విషయంలో ప్రభుత్వం మూర ఒగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 29 విషయంలో న్యాయవాదిని పెట్టి విద్యార్థుల తరఫున కొట్లాడుతామన్నారు. ప్రభుత్వం బేషజాలకు పోవద్దని, ప్రజాస్వామ్యంలో ఎక్కడ తగ్గాలో... ఎక్కడ నెగ్గాలో తెలిసి ఉండాలన్నారు.

తాను జర్నలిస్టులను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిందే బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో యాజమాన్యాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ... జర్నలిస్టులు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. అందుకే వారంటే బీఆర్ఎస్‌కు గౌరవమన్నారు.

**మూసీ పేరుతో ఇంత జరుగుతుంటే ప్రశ్నించవద్దా?**

తమ కళ్ల ముందే మూసీ పేరుతో ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే ప్రశ్నించవద్దా? అని నిలదీశారు. మూసీ విషయంలో తమకంటే ఎక్కువ పోరాడాల్సిన బాధ్యత మీడియాదే అన్నారు. వానాకాలం రైతు భరోసాకు పైసలు లేవు కానీ మూసీలో రూ.లక్షా 50 వేల కోట్లు పోయటానికి డబ్బులున్నాయా? అని మండిపడ్డారు. అటుపై దామగుండంలో, ఇటు కింద అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులిచ్చి మూసీని చంపుతున్నారని, పైగా మూసీ పునరుజ్జీవ నం అంటే నమ్మేది ఎలా? అన్నారు. ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే నేను మాట్లాడవద్దా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతుంటే జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మూసీ లూటీని కవర్ చేసేందుకు ప్రభుత్వం ఎన్నో తంటాలు పడుతోందన్నారు. మూసీ విషయంలో ఎలాంటి లూటీ జరిగిన తాము పోరాటం చేస్తామన్నారు.

## గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేం

తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిన్న నుంచి పరీక్షలు జరుగుతున్న దశలో, ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుంటున్న వేళ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సైతం త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా మెయిన్స్ పరీక్షల నిర్వహణలో హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కోర్టు గుర్తు చేసింది. నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇక ఇవాళ్టి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. గడిచిన కొన్నిరోజులుగా పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు నిరసన చేపడుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏకంగా 144 సెక్షన్ విధించడం గమనార్హం. అభ్యర్థులను, వారి హాల్ టికెట్లను, ఇతర గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుంది.

## ఈ నెల 24న ఏపీ, తెలంగాణ అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం

- మొదటి పేజి తరువాయి

ఈ సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ సీఎస్ కు కేంద్ర హోంశాఖ సమాచారమిచ్చింది. ఈ సమావేశంలో పలు కేంద్ర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు... విద్యుత్, రహదారులు, ఉక్కు, వ్యవసాయం తదితర శాఖల కార్యదర్శులు కూడా పాల్గొంటారు. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను కలిసి విభజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ తాజాగా సమావేశం ఏర్పాటు చేసింది.

## అందుబాటులోకి ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి

- మొదటి పేజి తరువాయి

విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇందన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీ లు ముషారఫ్ అలీ, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో స్పెషల్ వెహికల్స్ అందుబాటులోకి తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే.. వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో జదీణ (సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్ ఈ ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. విద్యుత్ సమస్య ఉంటే..1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్ లు ఉంటే.. ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయించామన్నారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నమన్నారు ఆయన. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని ఉపముఖ్యమంత్రి వివరించారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్ తో 24 గంటల పాటు సిద్ధంగా ఉండనున్నారు.దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక విద్యుత్ వాహనాలు
ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 57 సబ్ డివిజన్ లకు 57 వాహనాలను కేటాయిస్తూ ఈ రోజు డా. బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు ప్రారంభించడం జరిగిందిప్రతి వాహనము లో థర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపము మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని సేఫ్టీ ప్రికాషన్స్ పరికరాలు ఈ ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ లో సిద్ధంగా ఉండనున్నాయి. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయి. ట్రాన్స్ ఫర్మర్లను లాగగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఉపముఖ్యమంత్రి వివరించారు.

## మాజీ ఎంపీ ఎంవీవీ మెడకు ఈడీ ఉచ్చు

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు.24 గంటలపాటు సోదాలు ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51ఎకరాల భూమిని తమ నుంచి మోసపూరితంగా లాక్కున్నారంటూ ఈ ఏడాది జూన్ 22న చిలుకూరి జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి ఆరిలోవ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం ఉల్లంఘనపై ఈడీ దర్యాప్తును ఈ నెల 19న ఆరంభించింది. దాదాపు 24 గంటలపాటు ఐదు చోట్ల ఎంవీవీ, జీవీల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసి సోదాలు నిర్వహించింది. సోమవారం ఈడీ సబ్‌జోనల్ కార్యాలయం దాడుల వివరాలు వెల్లడించింది. '2008లో హయగ్రీవ ఫామ్స్ డెవలపర్స్ సంస్థకు వృద్ధులు, అనాథల కాటేజీల కోసం ఎండాడలో భూమిని ప్రభుత్వం తక్కువ ధరకు కేటాయించింది. 2010లో 'హయగ్రీవ' రూ.5.63 కోట్లు చెల్లించగా, రిజిస్ట్రేషన్ నాటికి ఆ ఆస్తి విలువ రూ.30.25 కోట్లుగా ఉన్నట్లు గుర్తించాం. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.200 కోట్లపైగా విలువ ఉన్న ఈ భూమిని ఎంవీవీ, జీవీ ఫోర్జరీ సంతకాలు, డాక్యుమెంట్ల ద్వారా స్వాధీనం చేసుకున్నారు. 2021 నుంచి ప్లాట్లుగా విభజించి వివిధ వ్యక్తులకు తప్పుడు పత్రాలతో విక్రయించారు. ఇలా అమ్మిన ప్లాట్లతో నేరపూరితంగా రూ.150 కోట్లకుపైగా ఆర్జించారు' అని పేర్కొంది.

## ఇతర రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ!

- మొదటి పేజి తరువాయి

ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ నేడు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహీంద్ర అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి చేపడుతున్న చర్యలు, రాష్ట్రంలో నెలకొన్నఅనుకూలతలపై పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ విశదీకరించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... దేశంలో పేరెన్నికగన్న పరిశ్రమదారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని, తరచూ వారితో సమావేశమై పారిశ్రామికవేత్తలకు ఎదురయ్యే విధానపరమైన సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధించడంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమదారుల కోసం అవసరమైన మేరకు కచ్చితమైన విధానాలు రూపొందిస్తామని అన్నారు.

**ఏపీలో ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాల అమలు**

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలోనే అత్యంత సులభతరమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోంది. అన్ని రకాల పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాం. 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు దూరదృష్టి గల నాయకత్వంలో అభివృద్ధి దిశగా ఏపీ వేగంగా ముందుకు సాగుతోంది. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతుల కోసం ఈడీబీని పునరుద్ధరించాం. సరైన ప్రతిపాదనలతో వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాం. విశాఖపట్నాన్ని ఐటీ పవర్ హౌస్ గా, అంతర్జాతీయ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో ఉన్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ, డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

**తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి పరిశ్రమదారుల సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ప్రపంచంలో పేరెన్నిగన్న డిక్సన్, డైకిన్, టీసీఎల్ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేశాయి. అనంతపురంలో కియా మోటార్స్ ఇప్పటికే పనిచేస్తోంది, అనంతపురం, కర్నూలు జిల్లాలను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, ఈవీ కీలక కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. అమెరికాలో వాషింగ్టన్ మాదిరిగా ఏపీ పరిపాలన కేంద్రం అమరావతిని తీర్చిదిద్దడంపై మా ప్రభుత్వం దృష్టి సారించింది.

## అకాల వర్షానికి నేలకొరిగిన వరి పంటలు



**సికె న్యూస్ ప్రతినిధి :** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలో పలు గ్రామాలలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులకు చాలా ఎకరాలలో పంట నేలకొరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి మొలక దశ నుండి పంట వెన్ను దశ వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న పంట పొలాన్ని అనుకోకుండా వచ్చిన వర్షానికి వెన్ను దశకు వచ్చిన పంట నేలకొరిగిందని ఈ వర్షం దెబ్బతో ఎకరానికి 10000 పైబడి పెట్టుబడి పెట్టామని అది కాస్త నష్టపోయామని రైతులు వాపోతున్నారు దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు

## పత్తి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు..

- పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..




**సికె న్యూస్ ప్రతినిధి :**ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గుర్రాలపాడు జి.ఆర్.ఆర్.ఇండస్ట్రీస్ నందు పత్తి కోనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నల్లమల వెంకటేశ్వర రావు,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు...

## 2349 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

- సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ.
- హర్షం వ్యక్తం చేసిన కార్మికులు .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబరు 21,** సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల కు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు.

సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యుల రైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లు గా గుర్తించినట్లు ఉత్తర్వుల లో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లు గా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించ బడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లు గా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చు. శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది జనరల్ మజ్దూర్లుగా అత్యధికంగా శ్రీరాంపూర్ నుంచి 662 మంది ఉద్యోగోన్నత పత్రాలను పొందారు. రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లి లో 467 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు. మంద మర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పన జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం.



- పటిష్టమైన శాంతి భద్రతల తోనే అభివృద్ధి సాధ్యం.
- జిల్లా కలెక్టర్ జితేష్. వి.పాటిల్.
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి.
- ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21,** విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు.

హేమ చంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరి రక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడం లో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహ శక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. 1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్ధంగా తిప్పి గొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయ చిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపు కుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్య దీక్షతో, సేవాభావంతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరు లైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్య స్వామి, రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రైతులందరికీ వేయాలి.

- రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.
- ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి.
- వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కారు చర్యలు నిరసిస్తూ బి ఆర్ ఎస్ నిరసన



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 21,** తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీలు నెరవేర్చాలని వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతపట్టి స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు...

ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ద్వంద వైఖరి నశించాలని.. ఎన్నికల్లో సీట్ల కోసం రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని . బి ఆర్ ఎస్ ప్రభుత్వం 8,000/- ఇస్తున్నది. మేము 15,000/- ఇస్తామని మాయ మాటలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు భరోసా రైతులకు ఎగబట్టి పెట్టుబడి సాయం మరిచి రైతులతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ విధానం నశించాలని అన్నారు. ఆరు గ్యారెంటీ లతో మహిళలకు మాయ మాటలతో గద్దెనీ కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు విస్మరించిందని ఎటువంటి సరదాలు లేకుండా రైతులకు రుణమాఫీ రైతులకు రైతు భరోసా రైతులకు ఎటువంటి సేవలు లేకుండా రైతు బీమా 24 గంటల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందించాలని లేకపోతే రైతాంగ పోరాటం మరింత బలపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పోరాటంలో కొట్టుక పోవడం ఖాయమని అన్నారు...

ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పార్టీ పడిసిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిరబోయిన వెంకట నరసమ్మ, అయినాల రామకృష్ణ, కోలా రాజు, గుంజా ఏడుకొండలు, తూటిక ప్రకాష్. కాపుల సూరిబాబు, బత్తుల నరసింహులు, పసుపులేటి రమేష్, గోసుల శ్రీనివాస్, రాజుదేవర నాగరాజు బడిశా నాగరాజు కావూరి సీతామహాలక్ష్మి పూజల లక్ష్మి , నరసమ్మ,తేల్లం రాణి. సుశీలమ్మ, సలోమి సలీమా ప్రియాంక తదితరులు ఉన్నారు

# మరుగుదొడ్లు లేక మహిళలు పడుతున్న అవస్థల పైన యాజమాన్యాలు దృష్టి సారించాలి




**ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.**

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21,** సింగరేణి కార్మికులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు మణుగూరు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు అర్ టి సి బస్ ఎక్కిదిగె ముఖ్యమైన స్టేజి లలో టాయిలెట్స్ నిర్మాణం లేకపోవడం వల్ల మహిళామణులు అనేక అవస్థలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. పీవీ కాలనీ, సి టైప్ ,పద్మగూడెం కాలనీ పరిసరాలలో నివాసం ఉండే వారు ఎక్కువగా బస్ ప్రయాణ రాకపోకల కోసం పట్టణ ప్రారంభంలో ఉన్న అంజనేయ స్వామి ఆలయ దగ్గర ఉన్న ఆర్ టి సి స్టేజి నీ ఉపయోగిస్తారు. బొంబాయి కాలనీ ఏరియా వైపు నివాసం ఉండే పరిసర ప్రాంతాల వారు అంబేడ్కర్ సెంటర్ దగ్గర ఉన్న బస్ షెల్టర్ స్టేజి ని ఉపయోగిస్తూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రెండు ప్రధాన స్టేజీలలో నిత్యం సింగరేణియులు వందలాది మంది ప్రయాణాల కోసం ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇలాంటి ముఖ్యమైన ప్రదేశాలలో మరుగుదోడ్ల నిర్మాణం లేకపోవడం మూలంగా మహిళ ప్రయాణికులు అనేక ఇబ్బందులు,బాధలు ఎదుర్కొంటున్నారని తెలిపారు పి వి కాలనీ ఏరియా వైపుకు వెళ్ళే ప్రయాణికులు అంజనేయ స్వామి గుడి స్టేజి దగ్గర, దిగకుండా మల, మూత్ర విసర్జనల కోసం ఊరికి చివరిగా ఉన్న సురక్ష బస్టాండ్ వరకు ప్రయాణం చేసిన దాఖలాలు లేకపోలేదని తెలిపారు.దానివల్ల సమయం వృదా, ఆర్థికంగా నష్టం అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. కార్మిక సంక్షేమం, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల శ్రేయస్సును సింగరేణి ఆర్ టి సి యాజమాన్యాలు దృష్టిలో ఉంచుకుని సోషల్ రెస్పాన్స్ కింద అంజనేయ స్వామి ఆలయం దగ్గర,అంబేద్కర్ సెంటర్ దగ్గర స్త్రీ, పురుషులకు వేరు వేరుగా మరుగుదోడ్ల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా తెలియచేశారు.

## ఓసి-2 దుర్గా ఓబి కంపెనీ ఔదార్యం శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాలవెలుగు) పాఠశాలకు బియ్యం నిత్యవసర వస్తువుల అందజేత


- ప్రతినెల క్రమం తప్పకుండా అందజేస్తామని దుర్గా యాజమాన్యం హామీ
- దాతల సహకారంతో విద్యార్థులు ఇష్టపడి చదవాలి:
- ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు ఆకాంక్ష



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21,** మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ పంచాయతీ పరిధిలోని సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పూర్వ బాల వెలుగు పాఠశాల కు స్థానిక పీకే ఓ సి-2 లో మట్టి వెలికితీత పనులు నిర్వహిస్తున్న దుర్గా ఇన్ ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం నాడు నూట పాతిక కిలోల బియ్యం పది హేను లీటర్ల వంటనూనె, పాతిక కిలోల పప్పు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గ పరిధిలోనీ వలస గొత్తి కోయలు, గిరిజనులు, అనాధలు,నిరు పేద విద్యార్థిని విద్యార్థులను సమీకరించి వారికి చదువుతోపాటు కళలు,క్రీడలలో కూడా వారికి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు సంపాదించే స్థాయికి ప్రవేశ పరీక్షలలో తగు శిక్షణ ఇచ్చి వారిని సరస్వతి పుత్రులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ విద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఎలాంటి స్వార్థం లేకుండా పేద విద్యార్థులకు విద్యానందిస్తున్న ఇలాంటి పాఠశాలలకు సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమానికి తనను అతిథిగా ఆహ్వానించడం కొద్దిసేపు పిల్లలతో గడపడం తనకెంతగానో సంతోషంగా ఉందన్నారు. దాతల సహకారంతో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. బియ్యం నిత్యవసర వస్తువులు అందజేసిన దుర్గ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. దుర్గా-2 ఓబీ కంపెనీ మేనేజర్ బిపిన్ మాట్లాడుతూ పాఠశాలకు బియ్యం నిత్యవసర వస్తువులు సోమవారం ఇవ్వడమే కాకుండా ప్రతినెల క్రమం తప్పకుండా అందజేస్తామని విద్యార్థుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ఆలపించిన స్వాగత గీతం అందరిని ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో పీకే ఓ సి రక్షణ అధికారి ఎం లింగబాబు, దుర్గా-2 ఓబీ కంపెనీ మేనేజర్ బిపిన్, సునీల్ ,హితేష్ పాఠశాల నిర్వాహకులు బి జగన్ మోహన్ రెడ్డి, సిబ్బంది సుహాసిని దేవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ ప్రభుత్వం అమలు చేయాలి

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21,** షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కరకగూడెం మండల తాసిల్దార్ నాగ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగం కల్పించిన ఎస్సీ కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ కులాల రిజర్వేషన్ 20 శాతం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరకగూడెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాటం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్ తిరిగి అమలు చేయాలని రాష్ట్ర ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ రిజర్వేషన్ 20% పెంచాలని కోరారు. 2018లో నూతన రెవిన్యూ చట్టం తీసుకురావడం వల్ల తరతరాల సాగు భూములకు మాన్యువల్ పాహణిల ద్వారా పంట రుణాలు బ్యాంకుల నుండి పొందే అవకాశం కోల్పోయినారు. 2019లో నూతన పంచాయతీరాజ్ చట్టం తీసుకురావడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జనరల్ రెండు విభాగాలుగా రిజర్వేషన్ కేటాయించడం వల్ల స్థానికంగా ఎస్సీ కులాల రిజర్వేషన్ లేకుండా తీరని అన్యాయం జరిగింది.ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలకు హక్కు, దిక్కు లేకుండా అభివృద్ధికి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాల ఎస్సీ రైతులు సాగు భూములకు పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పక్క గృహాలు మంజూరు చేయాలని. అంబేద్కర్ అభయాసం వెంటనే విడుదల చేసి ఎస్సి కులాల నిరుద్యోగులకు, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సగ భూభాగం ఏజెన్సీ ప్రాంత%శీ% పదవులు పథకాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు అమలు చేయాలని ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమానికి అధ్యక్షతన షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాటం జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, రాష్ట్ర నాయకులు కండే రాములు, ఇనుముల వెంకటేశ్వర్లు,కత్తి బాలకృష్ణ, ఎక్స్ ఎంపీటీసీ బోడ, ముత్తయ్య, బొమ్మెర రాములు,కుమ్మరి సమ్మయ్య, తాటి గూడెం మాజీ ఉపసర్పంచ్ జాడి నాగరాజు,చెప్పాలా పంచాయతీ ఉపసర్పంచ్ బోడ ప్రశాంత్, తుమ్మల గూడెం మాజీ ఉపసర్పంచ్ గోగు రమేష్, దాసరి సాంబ, చల్లూరి సమ్మక్క, కీసర దుర్గారావు, నక్క చంటి, కీసర నర్సయ్య, జాడి వెంకటమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వంశీని కోచ్ రామిరెడ్డిని అసోసియేషన్ సభ్యులను అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21,** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని, సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద గిరిజనుడైన ఆదివాసి ముద్దుబిడ్డ, మోడెం వంశి ఇండియాకు బంగారు పతకాలు సాధించి ఇండియా యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా అనునిత్యం వెనకుండి వంశీకి శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి రామిరెడ్డిని కూడా అభినందించడం జరిగింది. అంతేకాకుండా వంశీకి అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్ళటానికి, రాను పోను విమాన ఖర్చులకు గాను, మరియు ఇతర ఖర్చులకు గాను, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జీవి రామిరెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజీ, వీళ్లు వంశీకి సహాయం చేయడం జరిగింది కావున పవర్ లిట్టింగ్ అసోసియేషన్ సభ్యులను కూడా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి ,( జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ) జీవి రామిరెడ్డి ( జిల్లా జనరల్ సెక్రెటరీ ) డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జిల్లా వైస్ ప్రెసిడెంట్) మహంతి వెంకట కృష్ణాజి ( జిల్లా కోశాధికారి) నవాబు భీమవరపు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 21,** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా గొల్లపుడి భానుమతి మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగ పదోన్నతి పొందిన బత్తుల రామారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ద

## పేద ప్రజల సంక్షేమం కోసం

సరెడ్డి పుల్లారెడ్డి

(సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి)

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 21,** పేద ప్రజలకు అండగా వారి సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు శ్రమిస్తుందని, కార్మిక కర్షక వేద ప్రజల సంక్షేమం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.

ఆదివారం నాడు శివలింగాపురంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశం సాధన బోయిన వెంకటేశ్వరరావు (ఎస్వీ నాయుడు) అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి హాజరై మాట్లాడుతూ.... డిసెంబర్ 26న సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 26న శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికి గ్రామ గ్రామాన శాక మహాసభలు నిర్వహించుకుని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ,దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మణుగూరు



పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు ,సీనియర్ నాయకులు పులి కృష్ణ, కొత్తపల్లి మురళి, నరసింహారావు ,రాయలింగు తదితరులు హాజరు కాగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా: సాధన బోయిన వెంకటేశ్వరరావు (. ఎస్ వి నాయుడు).
సహాయ కార్యదర్శిగా ఏ ప్రవీణ్, బి సంపత్, కోశాధికారిగా : ఎస్ రమేష్,, మహిళా కమిటీ కార్యదర్శిగా: జి సునీత
అధ్యక్షురాలుగా: ఎస్ రమ్య
ఉపాధ్యక్షురాలుగా: బి .భారతమ్మ
సహాయ కార్యదర్శిగా: కే పుష్ప
కోశాధికారిగా: వి .పార్వతి
మరియు కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## ప్రజా పోరాటాల ఫలితంగానే శవ పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మించింది.

- చర్ల ఆస్పత్రి ఆవరణంలో నిర్మించిన శవ పరీక్ష కేంద్రాన్ని తక్షణమే ఓపెనింగ్ చెయ్యాలి.
- లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ చర్ల మండల కమిటీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21,**
సిపిఐ ఎంఎల్ ప్రజా పంద పార్టీ ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నిర్మించిన శవపరీక్ష కేంద్రాన్ని తక్షణమే ఓపెనింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ ఎన్నో ప్రజా పోరాటాల ఫలితంగా చర్ల మండలానికి శవపరీక్ష కేంద్రం నీ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు స్పందించి శవపరీక్ష కేంద్రాన్ని నిర్మించినందుకు అధికారులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు కానీ శవ పరీక్ష కేంద్రం నిర్మించి ఆరు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ఓపెనింగ్ చేయకపోవడం అనేది సరైన పద్ధతి కాదు అని వాపోయారు ప్రభుత్వం వైద్యాధికారులు చర్ల మండలంలోని ప్రజలు శవ పరీక్ష కేంద్రం నిర్వహణలో లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకోవాలని అన్నారు మరణించిన మృతదేహానికి శవపరీక్ష చేయవలసి వచ్చినప్పుడు చనిపోయిన వ్యక్తి యొక్క మృత దేహాన్ని వాహనంలో వేసుకొని 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి ఒక రోజు మొత్తం అక్కడ ఉంచి పోస్టుమార్టం చేయించి మరణించిన మరుసటి రోజు ఇంటికి తీసుకువచ్చి దహన మరియు ఇతర కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇది బంధువులకు అత్యంత వేదన కలిగించేటువంటి విషయం అని అంతే కాకుండా చర్ల మండలం పోలీస్ యంత్రాంగానికి కుడా ఎంతో సమస్యగా ఉంటుందని అన్నారు కాబట్టి ఈ పరిస్థితిని వైద్య ఉన్నత అధికారులు అర్థం చేసుకోవాలి తక్షణమే వారం రోజుల్లో ఈ శవ పరీక్ష కేంద్రాన్ని ఓపెనింగ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్ , నరసింహ, పార్టీ నాయకులు రేగా ఆంధ్రయ ,జములు, గౌర్ల నాగమణి, పురటి సుశీల, గూడపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## మిరుదొడ్డి మండల కేంద్రంలో కుమ్మరి సంఘం భవనం శంకుస్థాపన చేసిన

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**అక్టోబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట** :మిరుదొడ్డి మండల కేంద్రంలో కుమ్మరి సంఘం భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మిరుదొడ్డి మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భవన నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు ఇచ్చినందుకు కుమ్మరి సంఘం సభ్యులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షులు మిద్దె రాజేశం, తాజా మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూమా గౌడ్, తాజా మాజీ సర్పంచ్లు అల్వాల కిష్టయ్య, భూపతి గౌడ్, భూపాల్ గౌడ్, మిరుదొడ్డి గ్రామ అధ్యక్షుడు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కుమ్మరి సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక కమిటీలు గ్రామాల్లో గొడవలకు కారణమవుతాయి.

– శివకుమార్ తడికల ( జిల్లా ఇన్ చార్జ్ బిఎస్పీ).

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),అక్టోబర్ 21,** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీ స్థాయిలో ఎంపిక కమిటీలను ఏర్పాటు చేయ తలపెట్టడం ప్రయోజన శూన్యమని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లోని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం పూర్తిగా విఫల మయ్యిందని, మ్యానిఫెస్టో అమలు చేయక పోగా కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాల ఎంపిక కమిటీల పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీల పరిధిలో కొందరిని ఎంపిక చేయడానికి తీసుకున్న నిర్ణయం ఫలితాలు ఇవ్వక పోగా గ్రామ స్థాయిలో గంధరగోళానికి,గొడవలకు కారణం అవుతుందని దుయ్యబట్టారు. అధికార పార్టీ కార్యకర్తలను ,నాయకులను కమిటీలలో తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక సంక్షేమ పథకాల ఎంఫిక పారదర్శకంగా ఉండదని,దాని మూలంగా అనేక గొడవలు తలెత్తుతాయని తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. సమగ్ర సర్వే ద్వారా ,వివిద సర్వేల ద్వారా రెవిన్యూ, పంచాయితీ అధికారుల దగ్గర ఇదివరకే అర్హుల సమాచారం ఉందని దాన్ని బట్టి అర్హుల ఎంపిక అధికారుల ద్వారా చేస్తే సరిపోతుందని.రాజకీయ నాయకుల ప్రమేయం అవసరం లేదని అన్నారు. ఒక వేల ప్రభుత్వం పథకం అమలులో జాప్యం చేసినా , పథకం చేలేక పోయినా పథకాల ఎంపిక అర్హత లభించని వారినుండి కమిటీల్లో ఉండేవారు విమర్శలు,దాడులు ఎదుర్కోవలసి న ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని అన్నారు.ఎంపికలో పారదర్శకత ఉండేలా అధికారులను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరారు.




## కె. యు అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో ప్రియదర్శిని విద్యార్థి కి మొదటి స్థానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21,**
కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ మరియు పీ. జీ కళాశాల కు చెందిన బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసినారు. ఈ సందర్భముగా అఖిల్ ను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీ రామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బంజారా ముద్దు బిడ్డ అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షుడు రమాకాంత్ హీరోగా నటించిన సముద్రుడు సినిమా 25న బ్రహ్మాండమైన విడుదల..

- అఖిల భారత చిరంజీవి యువత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ స్నేహితుడు హీరో రమాకాంత్



**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 21:**బంజారా ముద్దు బిడ్డ అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షుడు రమాకాంత్ నటించిన కీర్తన ప్రొడ్యాక్షన్ సముద్రుడు అక్టోబర్ 25 విడుదల సందర్భంగా రమాకాంత్ స్నేహితుడు

రాజు నాయక్మాట్లాడుతూ... కేశంపేట మండల వాసి మారుమూల గ్రామం నుంచి వెళ్లి సినీ రంగంలో మొట్టమొదటిసారిగా పెద్ద సినిమా యాక్టర్లతో కలిసి సముద్రుడు సినిమా తీయడం చాలా గర్వకారణమని, ఈ సినిమా ప్రధానంగా మత్స్యకారుల గురించి తీయడం జరిగింది. చాలా చక్కగా అన్ని సన్నివేశాలు అందరి పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని ఈ సినిమాను ప్రతి ఒక్కరు ఈనెల 25వ తేదీన తప్పక చూడాలని అన్నారు. హీరో రమాకాంత్ మెగా ఫ్యాన్స్ అభిమాని అని ఆయన అంచలంచలుగా ఎదిగి ఉన్నత స్థాయికి భారీ సినిమాలు తీయడం అందరికీ గర్వకారణమని అన్నారు.

హీరో సుమన్ సినీ ఇండస్ట్రీకి వచ్చేవారికి ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తారని ఈ సినిమాలో కూడా హీరోగా నటించిన రమకాంత్ ను ప్రోత్సహించడం పట్ల హీరో సుమన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన రాజు నాయక్.

ప్రీ రిలీజ్ కార్యక్రమంలో సుమన్, హీరోయిన్ అవంతిక రాంబాల్ నాయక్, జగన్ నాయక్,శివ,శంకర్,సినీ ప్రముఖులు పాల్గొన్నారు...

## ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సారపాకలో ర్యాలీ కరపత్రాలు పంపిణీ




**సి కె న్యూస్, బూర్గం పహాడ్ అక్టోబర్ 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ కాలనీ నుండి సారపాక సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం నాయకులు సరోజినీ, నాగమణి మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే ఐద్వా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు ఈ మహాసభలలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ ఐద్వా మహాసభ జాతీయ నాయకురాలు శ్రీమతి బృందా కారత్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, తదితరులు పాల్గొని మహిళా సమస్యలపై చర్చించనున్నారు కావున బూర్గంపాడు మండలం నుండి అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా శాఖ కార్యదర్శి ఎస్ కే అబిదా , నిమ్మల పద్మ, దాసరి రాధా, రేపాకుల లక్ష్మి ,సాధికా, సరస్వతి, శ్యామల ,లతా, తిరుపతమ్మ ,వెంకమ్మ, ఆదిలక్ష్మి ,సుభద్ర ,పద్మ ,పుష్ప తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన వాసవి క్లబ్ రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 21:**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 - %ూ% ,రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సు సోమవారం పట్టణంలోని స్థానిక కళాసి బస్తీలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం నందు ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రీజియన్ సెవెన్ లోని ఇల్లందు, గుండాల, వైరా, మధిర మరియు ఎర్రుపాలెం లకు సంబంధించిన ఏడు క్లబ్బులు పాల్గొన్నాయి. గత పది నెలలుగా వాసవి క్లబ్బులు ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ - 7 చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ల లో బెస్ట్ క్లబ్, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, బెస్ట్ సర్వీస్ ప్రోగ్రాం, బెస్ట్ స్క్రాప్ బుక్, బెస్ట్ మ్యాన్ మైలేజ్ కేటగిరీలలో క్లబ్బులకు అవార్డులను అందజేశామన్నారు. వివిధ క్లబ్బుల నుండి సుమారు 150 మంది వాసవి క్లబ్ సభ్యులు ఈ ప్రాంతీయ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ దాచేపల్లి సీతారాం, పరిశీలకులుగా చారుగుళ్ళ శ్రీనివాస్, చిదిరాల లింగయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, ధారా నరసింహారావు, గోళ్ళ రాధాకృష్ణ, మాశెట్టి వరప్రసాద్, రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ, రీజియన్ సెక్రెటరీ తాటిపల్లి సుబ్బారావు, కాన్ఫరెన్స్ చైర్మన్ కందే రమేష్, ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, రామిడి శంకర్, గందే సురేష్, నాగమళ్ళ జయశంకర్, బోనగిరి రమేష్, మేడా రాకేష్ మరియు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, మైలవరపు బసవయ్య, నరేంద్రుల అనుబాబు, చందా భద్రం, ఓరుగంటి పవన్, మానాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పిఏసిఎస్ నూతన గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వేములపల్లి సీకే న్యూస్ అక్టోబర్ 21:**వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం నందు నాబార్డ్ నిధులతో సుమారు 24 లక్షల వ్యయంతో 300 ఏంటి సామర్థ్యం గల గోదామును సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు అనంతరం అతను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుండి రైతుల పక్షపాతి గానే ఉంటుందని రాష్ట్రంలోని ఒక్క రైతు కూడా ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులకే రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిందని అలాగే ఎరువుల విషయంలో కూడా రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలని నూతన గోదాములను ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,పిఏసిఎస్ అధ్యక్షుడు గడ్డం స్పూధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి,మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్,డిసిసి అధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి,పిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమరి కృష్ణయ్య మరియు సహకార సంఘం డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మనవలన్ గురు స్వామి ఆశీస్సులతో తత్వమసి శ్రీ హరిహరపుత్ర మహా పాదయాత్ర

### బీహెచ్ఈఎల్ అయ్యప్ప దేవాలయం నుండి ప్రారంభమై శబరిమలై వరకు



**సి కె న్యూస్ షాద్ నగర్: అక్టోబర్ 21 :**రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట శ్రీ హనుమాన్ దేవాలయం లో శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం తత్వమసి శ్రీ హరి హర పుత్ర మహా పాదయాత్ర బిహెచ్ఇఎల్ అయ్యప్ప దేవాలయం నుండి 18-10-2024 పాదయాత్ర మొదలై 24-11-2024 వరకు శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానం కు చేరుతుంది. గురు స్వామి చెప్పిన మాటలు వేదవాక్కులుగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి గురు స్వామి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమం అధ్యక్షుడు ఆధ్వర్యంలో నాగరాజు గౌడ్, ట్రెజరర్ దేవేందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, బి. శ్రీకాంత్ రెడ్డి,ఎన్.శ్రీకాంత్ రెడ్డి,ఏం. సంపత్ రెడ్డి, శ్రవణ్ కుమార్, నాగేష్ గౌడ్, అరుణ్ గౌడ్, ప్రవీణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలపై అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుకృత



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 21,**ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలపై సోమవారం కోయగూడెం ఆశ్రమ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుకృత హాజరయ్యారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం మృత శిశువు జననం పిండం అభివృద్ధి లోపం బుద్ధిమాంద్యం గల పిల్లలు జన్మించడం తక్కువ మానసిక శారీరక పెరుగుదల గాయిటర్ వ్యాధి నేర్చుకునే సామర్థ్యం తక్కువగా ఉండడం వల్ల చదువులో ఆటల్లో వెనుకబడిపోవడం పుట్టుకతో చెవుడు మూగతనం మరుగుజ్జుతనం కండరాలు బిగుసుకుపోవడం తెలివి తక్కువగా ఉండడం లాంటి లక్షణాలు ఉంటాయని వీటన్నింటి నివారణకు శక్తి మేధస్సు వికాసానికి అయోడిన్ ఉప్పునే తప్పనిసరిగా వాడాలని కోరారు గ్రామాలలోని ప్రతి ఇంటిని ప్రతి పాఠశాలను హోటల్స్ ను సందర్శించి వారు వాడే ఉప్పులో అయడిన్ ఉందో లేదో తప్పనిసరిగా పరీక్షించాలని ప్రతి ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు లోగో ఉండాలని అయోడిన్ ఉప్పు తయారీ దగ్గర నుండి ఆరు నెలల లోపు ఆ ఉప్పుని ఉపయోగించాలని అయోడిన్ ఉప్పుని భద్రపరిచిన డబ్బా మూత గట్టిగా బిగించాలని అయోడిన్ ఆవశ్యకత ఉపయోగాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆశా కార్యకర్తలను కోరారు ఆశ్రమ పాఠశాలలో వంటకు ఉపయోగిస్తున్న ఉప్పును ఈ సందర్భంగా పరీక్షించి సరైన స్థాయిలో అయోడిన్ ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, అసాంక్రమిక వ్యాధుల జిల్లా అధికారి డాక్టర్ మధు వరుణ్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆరోగ్య విస్తరణాధికారి దేవా ,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగబండి వెంకటేశ్వర్లు , ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్, ఉపాధ్యాయులు కిషోర్ సింగ్, నాగేశ్వరరావు, తారాబాయి ,రమాదేవి, మంగమ్మ ,లక్ష్మీనారాయణ, మోతిలాల్, రాంబాబు, వెంకటేశ్వర్లు ,బాలరాజు, జానకి, పగిడిద్దరాజు, వైద్య సిబ్బంది రమణకుమారి, వెంకటరమణ ,సునీత ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -21:**ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన కె. దుర్గ తన భర్త మరణించారని, తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల ఎంపిడిఓకు ఎండార్స్ చేస్తూ, విచారణ చేసి అర్హత మేరకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో రామన్నపేట కాలనీ వాసులు 60వ డివిజన్ లో వరదల కారణంగా ఇండ్లు పూర్తిగా మునిగి పోయాయని, సర్వే పూర్తయినప్పటికీ తమకు ప్రభుత్వ సహాయం అందలేదని దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ కు ఎండార్స్ చేస్తూ, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగర పాలక సంస్థ 37వ డివిజన్ కు చెందిన తలారి సుగుణమ్మ, తన భర్త చనిపోయారని తనకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల 35 కిలోల బియ్యం వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని, పరిశీలించి తగుచర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## నల్సా హెల్ప్ లైన్ నెంబర్ 15100 స్టిక్కర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 21,** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారు జారీచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 ను విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేసేందుకు రూపొందించిన స్టిక్కర్లను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్ ఆవిష్కరించారు. ఈ స్టిక్కర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, బస్సులలో ట్యాక్సీ స్టాండ్లు, హాస్పిటల్స్, కలెక్టర్ కార్యాలయం, ఎమ్మార్వో ఆఫీస్, బ్యాంకు, జైళ్లు,పోలీస్ స్టేషన్ తదితర రద్దీ ప్రదేశాలలో ప్రదర్శిస్తారని తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి అభిషేకం. స్వామివారి జోడు సేవ.



**సి కే న్యూస్ యాదగిరి గుట్ట (మధు ) అక్టోబర్ 21**యాదగిరిగుట్ట,: శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో నిత్య ఆరాధన పూజల అనంతరం పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హెూమం ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవ ను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలకుర్తి నరసింహామూర్తి, నరసింహామూర్తి, ఆలయ ఇంచార్జ్ కే ఎల్ ఏన్ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు......

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్-21:**ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.

జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు.

జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %జూం://ఱ్‌.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- పత్తి పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి
- పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు
- గుర్రాలపాడులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -21:**రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు.

అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు.

పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29 నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి.

**-ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి మాదిగ**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) అక్టోబర్21:**ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న నల్లగొండ వేదికగా జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పిలుపునిచ్చారు.అలాగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ..మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.

ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారు అన్నారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు . విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదని ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువానా అని మల్లిఖార్జున్ ఖర్గే ,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు...మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈనెల 29న జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ మాదిగ ఉప, ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోయ లింగస్వామి మాదిగ పిలుపునిచ్చారు.


## శీలం నాగిరెడ్డికి నివాళులర్పించిన ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి..

అరగంటకు పైగా శీలం కోటారెడ్డితో ముచ్చటించిన ఎంపీ..



**తల్లాడ, అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి తండ్రి నాగిరెడ్డి దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కోటారెడ్డితో అరగంటకు పైగా మాట్లాడారు. ఎలా జరిగిందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి., దుండేటి కేశవరెడ్డి, తూము వెంకటనారాయణ, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు, అనుమోలు బుద్ధి సాగర్, షేక్ యాకుబ్ పాషా, స్థానిక నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ లోనూ శీలం కోటారెడ్డికి ప్రత్యేక స్థానమే..



**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందనడానికి ఎటువంటి సందేహం లేదు. అది బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా మరొక పార్టీ ఏదైనా అభివృద్ధే ఆయన మంత్రం. ఆయా పార్టీల మంత్రులు, ముఖ్య నేతలకు తలలో నాలుకల ఉంటాడు. గ్రామాన్ని, పార్టీని అభివృద్ధి చేయాలన్నదే ఆయన సంకల్పం. ఆయనే తల్లాడ మండలం రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి. గ్రామాన్ని అన్ని రంగాల్లో సొంత ఖర్చులతో సుందరంగా తీర్చిదిద్దిన ఆయన ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజలందరితోను సౌమ్యుడుగా ఉండే ఆయనను గౌరవించడంతోపాటు ఏ పార్టీ వారైనా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవల ఆయన తండ్రి నాగిరెడ్డి మరణించడంతో విషయాన్ని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో దశదినకర్మకు మంత్రి హాజరు కావాల్సి ఉండగా విదేశీ పర్యటన నేపథ్యంలో రాలేకపోయారు. దీంతో మంత్రి ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిని ఆయన కోసం హైదరాబాదు నుంచి హుటా హుటీనా పంపించారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆయన స్థానం గురించి ప్రజలు చెప్పుకోవటం విశేషం. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆయన మరలా ప్రజా ప్రతినిధిగా వచ్చే అవకాశం మెండుగా కనిపిస్తుంది.

## షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన

- పార్టీలకు అతీతంగా దాతల సహకారముతో
- హాజరైన ఎమ్మెల్యే శంకర్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, బక్కని నర్సింలు



**సి కె న్యూస్ షాద్ నగర్: అక్టోబర్ 21 :** షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందు ఉండి పార్టీలకు అతీతంగా దాతల సహకారంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి సోమవారం రోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, బక్కని నరసింహులు, భీశ్వ కిష్టయ్య మరియు ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

## కీ.శే.తొగరు లాలయ్యకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం బాల పేట గ్రామంలో తొగరు లాలయ్య దశదిన కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, తాళ్ల వెంకటేశ్వర్లు, రత్తయ్య, చింటూ, రంగా, షేక్ జమాల్ తదితులు పాల్గొన్నారు

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ....

కార్యక్రమాలకు పలువురు మండల నాయకులు హాజరు...

**తల్లాడ అక్టోబర్ 21, లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ..**

తల్లాడ మండలంలో మాజీ ఎంపీపీ సోమవారం పలు కుటుంబాలను పరామర్శించారు

రామానుజవరం గ్రామంలో....

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో మాజీ సర్పంచ్ శీలం కోటరెడ్డీ తండ్రి శీలం నాగిరెడ్డి దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదేవిధంగా

పలు పార్టీలకు చెందిన మండల నాయకులు నివాళులు అర్పించారు.

నివాళులర్పించిన వారిలో

మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,వైరా జడ్పిటిసి నంబూరి కనకదుర్గ,తల్లాడ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ,దుగ్గిదేవర వెంకటలాల్,జి.వి.ఆర్, కె.వి,కూచిపూడి వెంకటేశ్వర రావు,గోపిశెట్టి వెంకటేశ్వర్లు,

పులి కృష్ణారున రావు, నారపోగు వెంకటేశ్వర్లు, ధూపాటి భద్రరాజు,బద్దం కోటిరెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి, దిరిశాల నరసింహారావు, పాసంగుల పాటి లక్ష్మీనారాయణ,పగడాల లచ్చిరెడ్డి,పొన్నం కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి, ఇంజం కృష్ణార్జున్,దగ్గుల శ్రీనివాస్



రెడ్డి,వజ్రాల రామిరెడ్డి,ధారా విష్ణు మోహన్ రావు.తదితర నాయకులు పాల్గొన్నారు..

బాలపేట గ్రామంలో...

తల్లాడ మండలం బాలపేట గ్రామం తొగరులాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు సోమవారం ఆయన దశదిన కార్యక్రమం బాలపేట గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై లాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల పుల్లయ్య, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,చిట్టెం వీరయ్య తదితరులు లాలయ్యకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు...

## సేవాకార్యక్రమాలు చేపట్టి జన్మభూమి రుణం తీర్చుకుంటా..

- స్వగ్రాములో దుప్పట్ల పంపిణీ మోదుగు బాలకృష్ణ..



**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

సేవా కార్యక్రమాలు చేపట్టి పుట్టిన గడ్డమీద జన్మభూమి రుణం తీసుకుంటానని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ అన్నారు. సోమవారం తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట రెడ్డిగూడెం గ్రామంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు వందకు పైగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా అనారోగ్య బారిన పడితే వారికి మందులు ఖర్చు కూడా ప్రతినెల భరిస్తానన్నారు. ఈ కార్యక్రమాలు ఇంతటితో ఆగవని, రానున్న రోజులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, అన్నారు గూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు ధర్మసోతు దశరద్ నాయక్, బోనాసి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కాంపల్లి వీరయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన మోదుగు బాలకృష్ణ..

**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ కలిశారు. సోమవారం తల్లాడ మండలంలో పర్యటించిన ఎంపీని కాంగ్రెస్ పార్టీ వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి ఎంపీకి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. దీంతో ఎంపీ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం కోటారెడ్డి, నాయకులు ఉన్నారు.



## బాలవికాస అధ్వర్యంలో కాఫేడ్ వారి సహకారంతో వాజేడు ఎంపీపీ స్కూల్లో చేతి పంపు ఏర్పాటు



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**బాల వికాస స్వచ్ఛంద సంస్థ వరంగల్ మరియు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం వారి సంయుక్త అధ్వర్యంలో సోమవారం వాజేడు మండల కేంద్రం ఏం పి పి స్ స్కూల్ లో బోర్ వేల్ వేయడం జరిగింది. నీటి సమస్యల తో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకుని కాఫేడ్ సంస్థ వారు బాలవికాస వారికి తెలియ చేయటం జరిగింది. బాలవికాస కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ కెనడా దేశం లోని పేరన్ వుడ్ పారశాల విద్యార్థుల సహకరం తో ఈ బోర్ వేల్ వేయడం జరిగింది అని తెలియ చేసారు. విద్యార్థులు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ వారికి బాల వికాస స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విధ్యాధికారి వెంకటేశ్వర్లు. ఎం.పీ.పిస్ ప్రధాన ఉపాధ్యాయులు సునీత బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ ప్రశాంత్,కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి ఉత్తమ అవార్డు




**అక్టోబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు లతాంబరావుకు సోమవారం హైదరాబాదులో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ టీచర్ అవార్డును ప్రధానం చేశారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆయన కు ఈ అవార్డును అందజేశారు ప్రధాన ఉపాధ్యాయులక . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ టీచర్స్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మరియు ప్రతి ఒక్క టీచర్ గుర్తింపు పొందాలని వారు కోరారు, ఇక్కడికి వచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, తెలిపారు

## ఫరక్ నగర్ మండల మాజీ ఎంపీపీ ఖజా ఇద్రిస్ తన వంతు విరాళంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 2,51,000 అందజే

- మండల మాజీ ఎంపీపీ ఖజా ఇద్రిస్ ని సత్కరించిన ఎమ్మెల్సీ కోదండరామ్



**సి కె న్యూస్ షాద్ నగర్: అక్టోబర్ 21**

రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్న నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి ఈరోజు శంకుస్థాపన, మరియు భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్ష మేరకు నూతన భవనానికి షాద్ నగర్ నియోజకవర్గం నుండి అనేకమంది దాతలు భారీగా విరాళాలు సమర్పించారు. అలాంటి విరాళాల దాతలు ఒక మహత్తర కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఫరక్ నగర్ మండల మాజీ ఎంపీపీ ఖజా ఇద్రిస్ ? 2,51,000 రెండు లక్షల యాభై ఒక్క వేల రూపాయలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విరాళంగా ఇచ్చారు.
విరాళానికి సంతోషించిన ఎమ్మెల్సీ కోదండరాం చెంత మాజీ ఎంపీపీ ఖజా ఇద్రిస్ నీ స్టేజిపై సత్కరించారు. అదేవిదంగా కళాశాల నిర్మాణానికి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న దాతలు అందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## నాగిరెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ ఛ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కాటేపల్లి కిరణ్..



**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని రామానుజ వారం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి తండ్రి నాగిరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారంఉంది ఆయనతదితరులు దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి కేశవరెడ్డి, కాటేపల్లి కిరణ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరు వెంకటేశ్వర్లు, కోసూరు రామారావు, ఎండి బాబు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, సిలారు, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

# మండల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 21.** 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని .పైల్వాన్ పురం. ఎదుల్లగూడెం. ప్రొద్దుటూరు .వలిగొండ మండల కేంద్రంలో . వడ్ల మార్కెట్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. మీడియాతో మాట్లాడుతూ .ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు ప్రతి ఒక రైతు పంటను అమ్ముకోవాలని.
దళారులను నమ్మి మోసపోవద్దని . ప్రతి ఒక్క గింజ ఏ గ్రేడ్ వచ్చేటట్లు రైతులు చూసుకోవాలని. ప్రతి రైతుకు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని.
రేవంత్ రెడ్డి రైతు పక్షపాతీఅని. రైతులకుఎవరికి ఆపద వచ్చిన ఆదుకుంటారని మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి .మండల నాయకులు పాశం సత్తిరెడ్డి. కనకల కృష్ణయ్య. కాసుల వెంకన్న. గరిసె రవి బద్దం సంజీవరెడ్డి జక్క వెంకటరెడ్డి . చెరుకు శివయ్య గౌడ్ . ఈతాపు రాములు.పాండు. వనగంటి రమేష్. వనగంటి జాంగిర్ . ఎలిమినేటి నారాయణరెడ్డి. మరియు రెవెన్యూ డిపార్ట్మెంటు అధికారులు. మార్కెటింగ్ అధికారులు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు. మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన .

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 20 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో. వడ్ల కొనుగోలు కేంద్రానీ ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు ప్రతి ఒక్క రైతు పంటను అమ్ముకోవాలని కోరినారు.
ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కృష్ణయ్య కాసుల వెంకన్న గరిసే రవి బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈతాపు రాములు. ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దగోని శ్రీను పెద్దగోని పాండు శంకరయ్య రాములు యాదగిరి గంజి పాండు సత్యనారాయణ బి నరసింహ పి కృష్ణయ్య మరియు మరియు జిల్లాభువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సార్, భువనగిరి డివిజన్ ఏడిఏ వెంకటేశ్వరరావు సార్, వలిగొండ మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి మేడం ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించిన .

- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శిల్పిని మేడం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.
డాక్టర్ ప్రసిద్ మీడియాతో మాట్లాడుతూ.
ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామం నుండి ఔట్ పేషెంట్లు 90 మంది వరకు చికిత్స కోసం వస్తుంటారని. హాస్పిటల్లో ల్యాబ్ సౌకర్యం కూడా ఉన్నదని. బిపి పేషెంట్లు. షుగర్ పేషెంట్లు. కూడా వచ్చి టెస్టులు చేయించుకుంటున్నారని. హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని .
పేషంట్ల సౌకర్యార్థం నూతన భవనం ఒకటి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ని సవినయంగా కోరుతున్నానని అన్నారు.
మేము ఫీల్డ్ లో ఉన్నప్పుడు మేము లేని సమయంలో వచ్చి కొందరు డాక్టర్ వస్తలేరని అనడం సరైనది కాదని మీడియాతో మాట్లాడినారు.
వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ డిప్యూటీ .డిఎంహెచ్వో. డాక్టర్ శిల్పిని మేడం. పర్యవేక్షించి హాస్పిటల్ లోనే రికార్డులు పరిశీలించినారని. మీడియాతో చెప్పినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన .సిబ్బంది సరిత. సతీష్ .జి స్వామి .సునీత. అనురాధ .రమేష్ .ప్రవీణ్. రేణుక .పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాల పైన డ్రగ్స్ పైన అవగాహన తెలియజేసిన సీఐ సోలో మన్ రాజు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ ప్రజలతో సి ఐ సోలోమన్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు . అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు . సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దూ అని సూచనలు చేశారు . పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , మహిళలు , యువత , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలి



**జిల్లా కమిటీ సభ్యులు భుఖ్య పాండు నాయక్**

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 21:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఎం మఠంపల్లి.మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా అనంతరం తాసిల్దార్ మంగా కు మెమోరాండం ను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మండల కార్యదర్శి మాలోతు.బాలు నాయక్ మండల కమిటీ సభ్యులు ఎం రాజు పొడిచెట్టి రాము . ఆలీబాబా.భూక్యచంబయ్య మగత తదితరులు అందజేశారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నా సీఐ సోలోమాన్ రాజు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో వివిధ హొదాల్లో పని చేస్తూ అమరులైన పోలీసుల చిత్ర పటాలకు సి ఐ సోలోమన్ రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సి ఐ సోలోమన్ రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అన్నారు . ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సైదులు , కానిస్టేబుళ్లు రామచందర్ , నరేందర్ , శివ చారి , మహిళా కానిస్టేబుళ్లు గాయత్రి , ప్రేమలత తదితరులు పాల్గొన్నారు .

## ఎల్లికట్ట దర్గాలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు



**సి కె న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 21**ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని
హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్ఫియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో మాజీ ఎమ్మెల్యే అజయ్ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మతసామరస్యాలకతీతంగా తెలంగాణ ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తారని, దర్గాలు వరుస ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లు ఉండాలని ఆయన కోరారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్, నాయకులు లక్ష్మణ్ నాయక్, మన్నే నారాయణ, దేవేందర్ యాదవ్, మొబిన్ గోరి, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ, అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**
సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు, మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడు వారాల లక్ష్మణ్ కు అందించారు. ఈ కార్యక్రమం లో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీనివాసరావు,నరసింహారావు,అజయ్,
—ళోజి,బ్రహ్మయ్య,పుల్లయ్య,బాబు,నరసింహారావు,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి






**మాడుగులపల్లి సికే న్యూస్ అక్టోబర్ 21 :** నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండల కేంద్రంలో (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) 20 లక్షల వ్యయంతో మంజూరైనటువంటి నూతన గ్రామ పంచాయతీ భవనానికి రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మండలాల పునర్విభజన చేసి వదిలేయడం జరిగిందని కొత్తగా ఏర్పడిన ఏ ఒక్క మండలానికి పక్కా భవనాలు కట్టించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి పూనుకుందని పనితీరుకి ఇదే నిదర్శనం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే అందరి సహకారం ఉండాలి.. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




**వేములపల్లి సికే న్యూస్ అక్టోబర్ 21 :**సోమవారం వేములపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వేములపల్లి మండల కార్యాలయం నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శిల పాత్ర చాలా కీలకం అని వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికం కావున ధాన్యం కొనుగోలు విషయంలో,రైస్ మిల్లర్లకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు.రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మత్తు పనులు చేయాలి అని ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు. ప్రజలు,రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం అని. ఈ కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుంది అని అన్నారు. అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే ఈ ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాజేడుమండలం లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**పలు గ్రామ పంచాయతీలో ప్రజల సమస్యల కొరకు ప్రజా పాలన**

**రైతు వేదికలో సమస్యలు అడిగి తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీలో సోమవారం రైతు వేదిక ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య లేకుండా చూస్తానని,పేరూరులో నాలుగు సిసి రోడ్లు ఏర్పాటు చేశామని దీపావళి తర్వాత శంకుస్థాపన చేసి పనులు పూర్తయ్యేలా చూస్తామని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూర్ చేస్తామని,అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు అందేలా చేస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మొండికుంట ప్రాజెక్టు పై మంత్రి సీతక్క తో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యేకు ప్రజా పాలనలో సమస్యల వినతి పత్రం అందజేత.

పేరూరులో బస్సు సౌకర్యం కల్పించాలి భద్రాచలం టు పేరూరు, వరంగల్ టు పేరూరు,బస్సు సౌకర్యం కల్పించాలి



పేరూరు నుండి వాజేడు కాలేజీకి వెళ్లాలంటే విద్యార్థులకు, బ్యాంకులకు వెళ్లాలంటే రైతులు,డ్వాక్రామహిళలు, తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు తెలిపారు. గ్రామలలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి. ప్రాథమిక వైద్యశాలలో వైద్య పరికరాలు సిబ్బందికి క్వార్టర్స్ ఏర్పాటు చేయాలి. గ్రంథాలయం ఏర్పాటు చేయాలి. ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు రోడ్డు ఏర్పాటు చేసి గ్రావెల్స్ పోయాలని, పేరూరు సెంటర్ నుండి పంట పొలాల్లో ఉన్న రేఖలమ్మ గుడి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పలు గ్రామ ప్రజలు, రెవిన్యూ అధికారులు,విద్యుత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటర్లు కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీ టీ రోడ్డు పనులకు శకు స్థాపన చేసిన ఆలేరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

**సి కే న్యూస్. యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 21 :**మోటకొండూరు నుండి చాడ వరకు 2 కోట్ల నిధులతో బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన బీర్ల ఐలన్న.

ఈరోజు మోట కొండూరు మండల కేంద్రం నుండి చాడ వరకు గల బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, పట్టణ ప్రజలు, యువజన కాంగ్రెస్ నాయకులు,%చీూఖ×% నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

బీర్ల ఐలన్న. మాట్లాడుతూ

మోటకొండూరు మరియు ఆత్మకూరు మండలాలకు మరి కొద్ది రోజులలో గోదావరి జలాలను గొలుసు కట్టు ద్వారా తప్పకుండా చెరువులను మరియు కుంటలను నింపుతూ సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ ,మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంతమోహన్ రెడ్డి గారు, మాజీ జడ్పిటిసి గంగాపురం మల్లేష్, ఆత్మకూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్,మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ, మాజీ ఎంపిటిసి భూమండ్ల నరేందర్, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్దులు, తెలంగాణ ఉద్యమకారుడు కంకల ఎలేందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం, జిల్లా సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి,జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్ , మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరటికంటి శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్న సిద్దులు, వర్టూరు గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాసరెడ్డి, సికిందర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్ , వంగాల చంద్రమౌళి గారు,మోటకొండూరు మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, మోటకొండూర్ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు బోట్ల కవిత ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కాసగళ్ల చందు, ఆలేరు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, గౌతమ్ రాజ్ ,పంతంగి ఉదయ్, పేరబోయిన కార్తీక్ ,జంగవెల్లి రాజశేఖర్, అద్దమడుగు నాగరాజు, బాల్ద మధు, గవ్వల సిద్దులు, వస్పరి శ్రీకాంత్, కొల్లూరి రంజిత్ ,బాల సిద్దులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల ఇస్తారీ, బుగ్గ నరసింహ, వడ్డెబోయిన జాంగిర్, ఎండి లతీఫ్, ఎండి సుభాన్, దడిగ నరసింహ, లోడే మల్లేష్ గౌడ్, వంగాల స్వామి గౌడ్ , బీరకాయల రాములు, బీరకాయల నరసింహ, మల్గా శ్రీశైలం, బాల్ద పాండు, కంకల వెంకటేష్ ,బుగ్గ సిద్దులు, కంకల ఇస్తారీ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నాగిరెడ్డికి నివాళులర్పించిన గోవిందు శ్రీనివాసరావు, తాళ్ళ జోసెఫ్..



**తల్లాడ అక్టోబర్ 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని రామానుజవరం మాజీ సర్పంచ్ కోటారెడ్డి తండ్రి నాగిరెడ్డి దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, నాయకులు కొమ్మినేని విద్యాసాగర్, గంటల వెంకటాచారి బండి బాల సౌరి, బోనాసి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 21**

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శివాలయం నందు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం దేవాలయ శివార్చకులు మారుతి దుర్గాప్రసాద్, లక్ష్మీ నరసింహమూర్తి, నాగభూషణం వారాలచే నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో భక్తులు పాల్గొన్నారు.

## పైల్వాన్ పురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన .ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 20 1.**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్పురం గ్రామంలో. వడ్ల కొనుగోలు కేంద్రానీ ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు ప్రతి ఒక్క రైతు పంటను అమ్ముకోవాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనకాల కృష్ణయ్య కాసుల వెంకన్న గరిసే రవి బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈతాపు రాములు. పైల్వాన్పూరం కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు వనగంటి జహంగీర్ . మాజీ ఎంపీటీసీ వనగంటి రమేష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలిమినేటి నారాయణరెడ్డి. ఉపసర్పంచి నరేష్. రాగిరు బాలకృష్ణ . మరియు జిల్లాభువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సార్, భువనగిరి డివిజన్ ఏడిఏ వెంకటేశ్వరరావు సార్, వలిగొండ మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి మేడం

ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

**హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య**




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 21:**పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని త్యాగానికి, సేవకు పోలీసులు ప్రతీక అని హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి శాంతి స్తూపం వద్ద అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు ఫ్లాగ్ డే వేడుకలను ఉద్దేశించి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని త్యాగానికి సేవకు ప్రతీక పోలీసులని అన్నారు. ఈ ర్యాలీలో పోలీసులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.